క్లుప్తంగా

పెట్రోల్ బంక్‌ల వద్ద అగ్నిమాపక చర్యలపై మాక్‌డ్రిల్



పెట్రోల్ బంక్‌లో అగ్నిప్రమాదాలపై మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

యలమంచిలి : పెట్రోల్ బంక్‌ల వద్ద భద్రతా నియమాలు పాటించాలని యలమంచిలి అగ్నిమాపకశాఖాధికారి డి.రాంబాబు అన్నారు. అగ్నిమాపకశాఖ వారోత్సవాల్లో భాగంగా బుధవారం యలమంచిలి పట్టణంలో జాతీయ రహదారి పక్కన ఉన్న పెట్రోల్ బంక్‌ల వద్ద అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్నప్పుడు ఏవిధంగా చర్యలు చేపట్టాలి, భద్రతాపరమైన జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో పెట్రోల్ బంక్ సిబ్బందికి మాక్ డ్రిల్ నిర్వహించి ప్రదర్శించారు. ముఖ్యంగా జాతీయ రహదారి పక్కన వాహనచోదకులు పెట్రోల్ కొరకు వచ్చిన వాహనాలు పార్కింగ్ చేసినప్పుడు అగ్నిప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు బంక్ సిబ్బందికి వివరించారు.

చేరికలతో వైఎస్సార్‌సీపీ మరింత బలోపేతం



కొరుప్రోలు వైఎస్సార్‌సీపీ బృందంతో సమావేశమైన బొడ్డేడ ప్రసాద్

ఎస్.రాయవరం : కొరుప్రోలు గ్రామంలో వైఎస్సార్‌సీపీ మరింత బలంగా మారుతోందని అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. అడ్డురోడ్డు క్యాంపు కార్యాలయం వద్ద కొరుప్రోలు గ్రామ వైఎస్సార్‌సీపీ క్యాడర్‌తో సమావేశం నిర్వహించారు. గ్రామంలో అన్ని వర్గాల నుంచి స్వచ్ఛందంగా నాయకులు, కార్యకర్తలు పార్టీకి పని చేస్తున్నట్టు ముందుకు వస్తున్నారన్నారు. ఎన్నికల సమయం దగ్గరపడుతున్నందున గ్రామంలో గడపగడపకి వైఎస్సార్‌సీపీ కార్యక్రమం పూర్తి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు, జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, ఎంపీటీసీ కేసుబోయిన వెంకటలక్ష్మి, కోరా జగదీష్ చేకూరి శ్రీరామచంద్రరాజు, కోరెడ్డి సుబ్బారావు, నక్కా నాగేశ్వరరావు, పోలినాటి రాజు, దమ్ము లోవరాజు, జానకి వెంకన్న పాల్గొన్నారు.

గణపర్తిలో ఇంటింటా ప్రచారం



గణపర్తిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న సచివాలయ కన్వీనర్ అప్పలనాయుడు

మునగపాక : మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బూడి ముత్యాలనాయుడు, రమణమూర్తిరాజులను గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ వెళ్లి అభ్యర్థిస్తున్నారు. గణపర్తిలో సచివాలయ కన్వీనర్ చదరం అప్పలనాయుడు ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను గుర్తుంచుకొని ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కూటమి నేతల మాయమాటలు నమ్మరాదని అన్నారు. ఆయన వెంట పార్టీ శ్రేణులు ప్రచారంలో పాల్గొన్నారు.

యోగాతో వ్యాధులు దూరం

అనకాపల్లి: అన్ని వయస్సుల వారు ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగా చేయడం ద్వారా అన్ని వ్యాధులకు దూరంగా ఉండవచ్చని యోగా గురు కృష్ణశ్రీ అన్నారు. స్థానిక జార్జి క్లబ్ ఆవరణలో భారత స్వాభిమాని ట్రస్ట్, పతాంజలి యోగ సమితి జిల్లా అధ్యక్షుడు భీశెట్టి దొరమ్మనాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 25 రోజుల శిక్షణ తరగుతుల్లో బుధవారం జరిగిన కార్యక్రమంలో భాగంగా రాందేవ్ బాబా శిష్యులు, యోగా గురు కృష్ణశ్రీ మాట్లాడుతూ ధ్యానం సర్వరోగ నివారిణి, సత్యజ్ఞాన ప్రదాయిని, సకల సమస్యల పరిష్కారిణి అని తెలిపారు. ప్రతిరోజు యోగా సాధన చేయడం వల్ల శ్వాసను, శరీరాన్ని నియంత్రించడంతో పాటు ఏకాగ్రత కూడా పెరుగుతుంది. యోగా సాధన ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుందని తెలిపారు. అనంతరం యోగ గురు కృష్ణశ్రీని ఘనంగా సత్కరించారు.



యలమంచిలి కొత్తపేట పురాతన సీతారామాలయంలో సీతారాముల కళ్యాణోత్సవం



యలమంచిలి తులసీనగర్ రామాలయం వద్ద అన్న సంతర్పణ



మునగపాక : అరబుపాలెంలో సీతారామ కల్యాణోత్సవంలో మంగళసూత్రాన్ని భక్తులకు చూపుతున్న పురోహితుడు భార్గవ్



యలమంచిలి : కొత్తపేట రామాలయంలో సీతారాముల కల్యాణం జరిపిస్తున్న పండితులు

సీతారాముల కల్యాణ వైభోగం

- ఊరూవాడా శ్రీరామనవమి వేడుకలు
- మార్మోగిన జై శ్రీరాం నామస్మరణ



యలమంచిలి పాతవీధి రామాలయంలో ప్రత్యేక అలంకరణలో సీతారాముల విగ్రహాలు

యలమంచిలి రూరల్ : శ్రీరామనవమి వేడుకలు యలమంచిలి పట్టణం, మండలం వ్యాప్తంగా బుధవారం భక్తిశ్రద్ధలతో జరిగాయి. భక్తులు జై శ్రీరాం నామాన్ని మార్మోగించారు. కోదండరాముడి సచ్ఛీలతను, సమర్థతను స్మరించుకున్నారు. నీలమేఘశ్యాముని సుగుణాలను కీర్తించారు. నవమి సందర్భంగా రామాలయాలకు ఆలయాలకు భక్తజనం పోటెత్తారు. రాములోరి పరిణయోత్సవాన్ని కనులారా తిలకించిన జనం పరవశించిపోయారు. ఉత్సవాన్ని పురస్కరించుకుని పలుచోట్ల భారీ అన్నసంతర్పణలు జరిగాయి. కొత్తపేట పురాతన సీతారామాలయంలో దేవదాయశాఖ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కల్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వేద పండితులు చెల్లా ఆదిత్యశర్మ, మేకా భగవాన్‌శర్మ, శిష్లా విశ్వనాథశర్మ కల్యాణ క్రతువును శాస్త్రోక్తంగా జరిపించారు.



రాంబిల్లి : సీతారామ కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నబాబు తదితరులు

తలంబ్రాలు, పానకం, వడపప్పు, ప్రసాదాలను భక్తులకు పంచి పెట్టారు. తులసీనగర్, పాతవీధి రామాలయాల్లో సీతారాముల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకులు ఆరాధ్యుల సుబ్రమణ్యం, గన్నమరాజు గోపాలకృష్ణ కల్యాణోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కొత్తపేట రామాలయం వద్ద రథోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అచ్యుతాపురం : మండలంలోని పలు గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. రామాలయాల్లో సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులు అక్షింతలు తలపై వేసుకొని పునీతులయ్యారు. అనంతరం ఆయా గ్రామాల్లో నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమాల్లో భక్తులు స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు.

మునగపాక : మండలంలోని అరబుపాలెం సీతారామ దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలను తిలకించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ధర్మకర్త బొడ్డేడ వెంకట సతీష్ ఉత్సవాలను పర్యవేక్షించారు. ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన జరిపారు. మునగపాకలోని సంత బయిల, పంచాయతీ వీధిలోని రామాలయం, దళిత వాడలోనూ, గవర్ల అనకాపల్లి, సిరసపల్లి, నాగులాపల్లి, వాడ్రాపల్లి , ఉమ్మలాడ తదితర చోట్ల శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.**రాంబిల్లి :** మండలంలో శ్రీరామ నవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల ఉత్సవ



రాంబిల్లి : దిమిలిలో సీతారాముల కల్యాణం

మూర్తులను పల్లకీలో ఊరేగించారు. పురోహితులు శాస్త్రోక్తంగా కల్యాణం జరిపించారు. రాంబిల్లిలో ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు(కన్నబాబు), డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ కుటుంబసభ్యులు కల్యాణంలో పాల్గొన్నారు. ఎంపీపీ శిరీష శ్రీనుబాబు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్, వర్మ అధిక సంఖ్యలో భక్తులు కల్యాణంలో పాల్గొన్నారు. దిమిలిలో సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, వైస్ ఎంపీపీ కొటాపు లక్ష్మీ వడ్డికాసులు, సర్పంచ్ బంగారు చిలుకు, ఉప సర్పంచ్ నగిరెడ్డి మురళీకృష్ణ కల్యాణంలో పాల్గొన్నారు. పలు గ్రామాల్లో సీతారాముల కల్యాణోత్సవాల సందర్భంగా అన్న సమారాధనలు జరిపారు. నాగులాపల్లి పాటిమీద రామాలయంలో సీతారాముల కల్యాణానికి స్థానికులైన కర్రి వాసు, యశోద దంపతులు శ్రీరామనామం రాసిన తలంబ్రాల బియ్యం సమకూర్చారు.

యలమంచిలి : పట్టణంలోని కొత్తపేట రామాలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని వేద పండితులు వేద మంత్రోచ్ఛరణతో మేళతాళలతో కనుల పండువగా జరిపించారు. పలు రామాలయాల్లో కొత్త దంపతులు సీతారాముల కల్యాణాన్ని జరిపించారు. భక్తులకు పానకం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. పలు రామాలయాల్లో అన్నసమారాధన జరిపారు. సాయంత్రం రామాలయాల వద్ద మహిళల కోలాటం, చెక్క భజనలు, సాముగరిడీలు భక్తులను అలరించాయి.

పాయకరావుపేట : మండల కేంద్రంతో పాటు మంగవరం, అరట్లకోట, పెంటకోట, పాల్తేరు, పీఎల్‌పురం గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. పాయకరావుపేట పట్టణంలో సీతారాముల విగ్రహాలను తిరువీధుల్లో ఊరేగించి, అనంతరం సీతారాముల కల్యాణం జరిపారు. సీతారాముల ఆలయంలో వానరసేన సభ్యులు భక్తులకు, తీర్థ ప్రసాదాలు అందించారు.స్వామి వారి ఉత్సవ విగ్రహాలను వానరసేన సభ్యులు ఊరేగించారు.

నక్కపల్లి : శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా బుధవారం రామమందిరాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. వేకువ జామునే సీతారాములను దర్శించుకునేందుకు భక్తులు ఆలయాలకు తరలి వచ్చారు. స్వామివారి ఉత్సవమూర్తులను పల్లకిలో ఉంచి ఊరేగించారు. దేవవరం, నక్కపల్లి, ఉపమాక, ఉద్దండపురం, వేంపాడు, చినదొడ్డిగల్లు, బోదిగల్లం, రాజయ్యపేట, నెల్లిపూడి, సిహెచ్.ఎల్.పురం తదితర గ్రామాల్లో సీతారాముల కల్యాణం నేత్రపర్వంగా నిర్వహించారు. అన్న సమారాధన నిర్వహించారు.

కోటవురట్ల : మండలంలో సీతారాముల కల్యాణాన్ని వైభంగా నిర్వహించగా భక్తులు కమనీయంగా వీక్షించారు. కైలాసపట్నంలోని రామాలయంలో సీతారాముల కల్యాణ వేడుకలో ఎంఎస్ఎంఈ చైర్మన్ డి.వి. సూర్యనారాయణరాజు పాల్గొన్నారు. జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు వెంకటలక్ష్మి, ఎంపీటీసీ శానాపతి రమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు సిద్ధాబత్తుల సత్యనారాయణ, నాగేశ్వరరావు, ఎస్.బాబ్జీ, డి.వి.రావు, పెన్నాడ రాంబాబు, అనపర్తి వరహాలు, సురేష్ శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్నారు.

ఎస్.రాయవరం : శ్రీరామనవమి వేడుకలు పురస్కరించుకుని తిమ్మాపురం గ్రామంలో పాయకరావుపేట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు రామాలయానికి వెళ్లి సీతారాములను దర్శించుకున్నారు. సర్పంచ్ కర్రి సత్యనారాయణ, ఎంపీటీసీ బొండా దివాణం, మందగుడుల వెంకటరమణ, బొండా శ్రీనివాసరావు తదితరులు శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్నారు.

ఎస్.రాయవరం : మండలంలో తిమ్మాపురం, కర్రివానిపాలెం , ఎస్.రాయవరం, దార్లపూడి, కొత్తపోలవరం తదితర గ్రామాల్లో సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. భక్తులకు పానకం తయారు చేసి పంచారు. తిమ్మాపురం, ఎస్.రాయవరం గ్రామాల్లో భారీగా అన్న సమారాధన జరిపారు.



మునగపాక : ఉత్సవ మూర్తులను రథంపై ఊరేగిస్తున్న దృశ్యం



పాయకరావుపేట : సీతారాములను ఊరేగిస్తున్న వానరసేన బృందం



సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు



నక్కపల్లి : దేవవరంలో స్వామివారి ఉత్సవమూర్తుల ఊరేగింపు



నక్కపల్లిలో స్వామివారి కల్యాణ వేడుకలో భక్తులు



నాగులాపల్లిలో ఆలయ నిర్వాహకులకు తలంబ్రాలు అందజేస్తున్న భక్తులు



కోటవురట్ల : కైలాసపట్నంలో శ్రీరామ నవమి వేడుకల్లో ఎంఎస్ఎంఈ చైర్మన్ సూర్యనారాయణరాజు



ఎస్.రాయవరం : తిమ్మాపురంలో సీతారాములను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కంబాల జోగులు



కర్రివానిపాలెంలో సీతారాములు కల్యాణ వేడుక

నామినేషన్లకు వేళాయె



వివరాలు వెల్లడిస్తున్న రిటర్నింగ్ అధికారి గీతాంజలి



నామినేషన్లు స్వీకరించే నక్కపల్లి తహసీల్దార్ కార్యాలయం

- నేటి నుంచి స్వీకరణ ప్రారంభం
- కేంద్రం...నక్కపల్లి తహసీల్దార్ కార్యాలయం
- గట్టి బందోబస్తు , 144వ సెక్షన్ అమలు

నక్కపల్లి : సార్వత్రిక ఎన్నిలక నగారా నేడు మోగనుంది. వచ్చే నెల 13న జరగనున్న పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నిలకు సంబంధించి గురువారం నుంచి నామినేషన్‌ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుంది. జిల్లాలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను జిల్లా కలెక్టర్ విడుదల చేస్తారు. నియోజకవర్గాలకు సంబంధించి రిటర్నింగ్ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేయడంతో పాటు నామినేషన్‌ల స్వీకరణ ప్రక్రియ కూడా గురువారం నుంచే ప్రారంభమవుతుంది. పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్‌లను 18 నుంచి 25వ తేదీ వరకు నక్కపల్లి తహసీల్దార్ కార్యాలయంలో స్వీకరిస్తారు. ఈ ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉదయం 11 నుంచి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్‌లు స్వీకరిస్తామని రిటర్నింగ్ అధికారిణి గీతాంజలి తెలిపారు. నామినేషన్‌ల దాఖలు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నక్కపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద గట్టి బందోబస్తు, బారికేడ్లు ఏర్పాటు చేశారు. 18 నుంచి 25 వరకు తహసీల్దార్ కార్యాలయ పరిధిలో 144వ సెక్షన్ అమలు చేస్తున్నారు. అభ్యర్థితో పాటు నలుగురిని మాత్రమే నామినేషన్ కేంద్రం వరకు అనుమతిస్తారు. గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ పార్టీల తరఫున నామినేషన్ వేసే అభ్యర్థికి ఒక ప్రతిపాదకుడు సరిపోతారని ఇండిపెండెంట్లకు పది మంది ప్రతిపాదకులు కావాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు. నామినేషన్ పత్రాలతోపాటు ఫారం 26లో అభ్యర్థికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఆస్తులు, అప్పులు, కేసులు తదితర వివరాలను తెలియజేస్తూ అఫిడవిట్ దాఖలుచేయాలన్నారు. అభ్యర్థిగాని, వారి తరఫున ప్రతిపాదకుడు గాని నామినేషన్ ఫారాలను దాఖలు చేయవచ్చన్నారు. డిపాజిట్ కింద రూ.5000 చెల్లించాలన్నారు.ప్రభుత్వ సెలవుదినాలు, ఆదివారాల్లో నామినేషన్లు స్వీకరించబడవన్నారు. నామినేషన్ ఫారాలు నక్కపల్లి తహసీల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని ఆర్‌వో తెలిపారు.

హోరెత్తిన వైఎస్సార్‌సీపీ ప్రచారం





పాయకరావుపేట రెల్లి కాలనీలో వృద్ధులను ఓటు అభ్యర్థిస్తున్న కంబాల జోగులు



రాజీవ్‌నగర్ కాలనీలో రోడ్డు పైనే అల్పాహారం తీసుకుంటున్న కంబాల జోగులు

పాయకరావుపేట : పట్టణంలో గల దుర్గాకాలనీ, రెల్లికాలనీ, రాజీవ్ నగర్ కాలనీల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కంబాల జోగులు బుధవారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రతి ఓటరును ఆప్యాయంగా పలకరిస్తూ, ఈ ఐదేళ్లలో ప్రభుత్వం అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. మే13న జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ విజయానికి సహకరించాలని ప్రతి ఓటరును అభ్యర్థించారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, తామంతా వైఎస్సార్‌సీపీకే ఓటు వేస్తామని ఓటర్లు ఆయనకు తెలిపారు. యథా ప్రకారం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే మనందరం మరలా జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ప్రతి రోజు ఉదయం 7 గంటలకే ప్రచారం ప్రారంభించి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మండుటెండను కూడా లెక్కచెయకుండా కంబాల జోగులు ప్రచారం సాగిస్తున్నారు. చిన్న వర్తకులను, కూరగాయలు అమ్ముతున్న వృద్ధురాలిని, వికలాంగులను అప్యాయంగా పలకరించి ఓటు అభ్యర్థించారు. చిన్న హోటల్ వద్దకు వెళ్లి దోసెలు వేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గపల్లి సాయిబాబా, జెడ్పీటీసీ లంక సూరిబాబు, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి వేమగిరి లక్ష్మణ్, సీనియర్ దళిత నాయకులు నెలపర్తి అర్జున్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు డి.నానాజీ, యువ నాయకులు, పంచాయతీ వార్డు సభ్యులు ధనిశెట్టి మహేష్, పిరాది రాజు, జగతా శ్రీను, పెంకే గోవిందు, ముక్కుడుపల్లి దాసు, తుమ్మలపల్లి సతీష్, నాయకులు గుడిమెట్ల రెడ్డి, కేశనకుర్తి సత్తిబాబు, జోన్నకూటి సూరిబాబు, దాడి తాతారావు పాల్గొన్నారు.

19న కన్నబాబు నామినేషన్‌కు తరలిరండి



మాట్లాడుతున్న రొంగలి జగన్నాథం



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు స్వామి సత్యనారాయణ

యలమంచిలి రూరల్ : ఈ నెల 19వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు యలమంచిలి ఎమ్మెల్యే ఉప్పలపాటి వెంకట రమణమూర్తిరాజు (కన్నబాబు రాజు) వైఎస్సార్‌సీపీ యలమంచిలి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నారని నియోజకవర్గ పరిశీలకుడు రొంగలి జగన్నాథం బుధవారం మీడియాకు తెలిపారు. యలమంచిలి పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 19న ఎమ్మెల్యే కన్నబాబురాజు ముందుగా ఏటికొప్పాక బండిమాంబ అమ్మవారిని దర్శించుకుని యలమంచిలి తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుంటారన్నారు. ఉదయం 10గంటలకు జరిగే ర్యాలీకి నియోజకవర్గంలో నాలుగు మండలాల ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కన్నబాబు నామినేషన్ కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు. మరోసారి యలమంచిలి ఎమ్మెల్యేగా కన్నబాబురాజుని ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు. నామినేషన్ సమర్పించిన తర్వాత ఎమ్మెల్యే కన్నబాబు పార్టీ శ్రేణులు, స్థానికులను ఉద్దేశించి మాట్లాడతారని తెలిపారు. యలమంచిలి నియోజకవర్గంలో మరోసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

మునగపాక : ఈనెల 19న జరగనున్న ఎమ్మెల్యే యూవీ రమణమూర్తిరాజు నామినేషన్ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు తరలి రావాలని జెడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామి సత్యనారాయణ పిలుపు నిచ్చారు. మునగపాకలోని బొడ్డేడ క్యాంపు కార్యాలయంలో బుధవారం రాత్రి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి పార్టీ బలోపేతంతో పాటు నియోజకవర్గంలో రమణమూర్తిరాజును, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడును అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు టెక్కలి కొండలరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ దిమ్మల అప్పారావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, మాజీ జెడ్పీటీసీ మళ్ల సంజీవరావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి రామ్మోహనరావు, ఎంపీటీసీలు రాము, గణేష్, సచివాలయాల మండల కన్వీనర్ పొలిమేర గణేష్ పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు ఓటెయ్యండి...



చినగుమ్ములూరులో ఎన్నికల ప్రచారంలో బొలిశెట్టి శారదాకుమారి



గుడివాడలో సర్పంచ్,నాయకుల ప్రచారం

ఎస్.రాయవరం : గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచార హోరెత్తిస్తున్నారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు,ఎంపీటీసీలతో కలిసి ఎంపీపీ, జెడ్పీటీసీ, మాజీ ఎంపీపీ మండల మహిళా నాయకులు బొలిశెట్టి శారదాకుమారి విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. పాయకరావుపేట నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కంబాల జోగులుకు మద్దతుగా ప్రచారం నిర్వహించి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. జగనన్న సంక్షేమ పాలనతో ప్రతి ఒక్కరినీ ఓటు అడిగే హక్కు కల్పించారని శారదాకుమారి తెలిపారు. బుధవారం చినగుమ్ములూరు, కోనవానిపాలెం తదితర గ్రామాల్లో నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ లోవలక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, సర్పంచ్ గాడి అప్పలనరసింహ, కర్రి సత్యనారాయణ పాల్గొన్నారు.